# ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



ఆదివారం 20 అక్టోబర్ 2024,
పేజీలు 06


డబుల్

## బెడ్ రూమ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

పేద ప్రజలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వం గూడు కల్పించాలని ఉద్దేశంతో డబుల్ బెడ్ రూమ్ పథకం ద్వారా నివాసం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో డబుల్ బెడ్ రూమ్ సంబంధిత ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మున్సిపల్ ఇంజనీర్ రమాదేవి, ఇరిగేషన్ డి.ఈ., ఈ.ఈ. లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవకునికి త్యాగరాయ గాన సభలో ఘనంగాసన్మానం

**కుబీర్,అక్టోబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరికి త్యాగరాయ గాన సభ హైదరాబాద్ నందు ప్రముఖ ఆరాధన కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు లోకం కృష్ణయ్య చేతుల మీదుగా ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగినది.సమాజ సేవలో అలుపెరగని పోరాటం చేస్తూ ప్రశ్నించడమే కాకుండా, సమాధానాలను రాబట్టడం,యువకులకు ఓటు హక్కు గురించి తెలియజేయడం,మత్తుకు యువత చిత్తు అంటూ అనేక కళాశాలల యువతకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు,రైతులకు ఇన్సూరెన్స్ గురించి అవగాహన కలిగించడం వంటి అనేక విధాలుగా సమాజ సేవ చేస్తున్నందుకుగాను,తన గ్రామంలోని బస్ స్టాండ్ లో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను వాడుకలోకి తెచ్చారు.అంతేకాకుండా సమాజ సేవలో గౌరవ డాక్టరేటు అందుకోవడం, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి చంద్రకుమార్ చేతులమీదుగా నేషనల్ అవార్డు అందుకున్నందుకు గాను ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శాప పంటలు మాట్లాడుతూ తనకు సమాజసేవలో భాగస్వామ్యం అయ్యే అవకాశం కల్పించిన సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ కు ధన్యవాదాలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు ధర్మారావు,సభ ప్రారంభక అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ,యువకళావాహిని అధ్యక్షులు వి.వెంకటరావు,కళాపోషకులు ఉమామహేశ్వర్ రెడ్డి,ప్రముఖ సినీ మేకప్ ఆర్టిస్ట్ బాపనపల్లి వెంకటస్వామి,దైవాజ్ఞ శర్మ,సరస్వతీ ఉపాసకులు,పిల్లుట్ల లక్ష్మీకాంత శర్మ,తదితరులు పాల్గొన్నారు.

న్యాయ దేవత

## కళ్ళకు తొలగిన గంతలు



**మందమర్రి, అక్టోబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

న్యాయ దేవత నిజాన్ని చూడదని, గుడ్డిదని, చట్టానికి కళ్ళు లేవు అన్న అపవాదు నుంచి బయటపడేందుకు దేశ సర్వోన్నత న్యాయస్థానం నడుం బిగించింది. బ్రిటిష్ వలసవాద చట్టాలకు స్వస్తి పలుకుతూ ఇటీవల భారత న్యాయ సంహిత చట్టాలను కొత్తగా అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో న్యాయదేవత విగ్రహంలోనూ మార్పులు చేయాలని ఉద్దేశంతో చట్టం ఎప్పుడు గుడ్డిది కాదని అందరినీ సమానంగా చూస్తుందని కత్తి హింసకు ప్రతిగా కనిపిస్తుందని అభిప్రాయపడుతూ రాజ్యాంగ చట్టాల మేరకు న్యాయాన్ని అందజేయాలని, బ్రిటిష్ కాలంలో న్యాయదేవత విగ్రహాన్ని ప్రవేశపెట్టగా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మార్పులు అవసరమని భావించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఆదేశాలతో దేశంలోని చిన్న స్థాయి కోర్టు నుంచి మొదలుకొని దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు వరకు కొత్త న్యాయ దేవత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన న్యాయదేవత విగ్రహానికి కళ్ళకు గంతలు తీసేశారు. న్యాయదేవత తలపై కిరీటం, కుడి చేతిలో ఉండే త్రాసును అలాగే ఉంచగా ఎడమ చేతిలో ఉండే పొడవైన ఖడ్గానికి బదులు భారత రాజ్యాంగం ప్రకారం అందరికీ సమానంగా న్యాయం జరుగుతుందని తెలియజేసేందుకు చేతిలో రాజ్యాంగాన్ని పెట్టారు. మనం కోర్టుల్లో చూసే న్యాయదేవత జస్టియా అనే గ్రీకు దేవత విగ్రహాన్ని 17 వ శతాబ్దంలో ఒక బ్రిటిష్ కోర్టు అధికారి ఈ జాతీయ విగ్రహాన్ని మొట్టమొదటిసారిగా మన దేశానికి తీసుకురాగా, ఆ తర్వాత 18 వ శతాబ్దంలో బ్రిటిష్ కాలంలో న్యాయ దేవత విగ్రహాన్ని కోర్టుల్లో ఉంచగా స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడ అదే విగ్రహం కొనసాగుతూ వచ్చింది.

### న్యాయవాది వడ్లకొండ రంజిత్ గౌడ్



బ్రిటిష్ ఛాయల నుంచి భారతదేశ న్యాయ వ్యవస్థ బయటపడాలనే ఉద్దేశంతో న్యాయం గుడ్డిది కాదని చట్టానికి కళ్ళు ఉన్నాయని బలమైన సంకేతం ఇచ్చే ఉద్దేశంతోనే న్యాయదేవత విగ్రహంలో సుప్రీంకోర్టు ఈ మార్పులు చేసిందని మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన న్యాయవాది వడ్లకొండ రంజిత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది రంజిత్ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు స్వేచ్ఛ సమానత్వం ఇతర మౌలిక సూత్రాలను న్యాయదేవత అందరికీ ఒకే విధంగా అందిస్తుందని చెప్పడమే కళ్ళకు గంతలు లేని న్యాయ దేవత విగ్రహం చూస్తుందని, రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను మరింత సమర్థవంతంగా పరిరక్షిస్తూ అందరికీ ఒకే రకమైన చట్టాలను అమలుపరుస్తున్నట్లు అర్థం వచ్చేలా ఈ కొత్త విగ్రహం ఉందని అన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి తగిన రీతిలో శిక్షలు ఉండనున్నాయని, 60 రోజుల్లోగా బాధితులకు న్యాయం జరిగేలా కొత్త క్రిమినల్ చట్టాల మార్పు చేసారని తెలిపారు. కుడి చేతిలో న్యాయానికి ప్రతిబింబంగా నిలిచే త్రాసు, తలపై కిరీటం, ఎడమ చేతిలో ఖడ్గానికి బదులుగా రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకొని ఉండటమే కాకుండా కళ్ళకు గంతలు తీసి వేయడం న్యాయవ్యవస్థకు మంచి శుభ పరిణామంగా భావించవచ్చని, ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల, రాజ్యాంగం కల్పించిన భారత చట్టాలపై మరింత గౌరవం కలిగేల ప్రజలకు సంకేతాలు అందుతాయని న్యాయవాది వడ్లకొండ రంజిత్ గౌడ్ తెలిపారు. సుప్రీం కోర్ట్ న్యాయమూర్తుల లైబ్రరీ హాల్ లో కొత్త న్యాయ దేవత విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**భైంసా రూరల్,అక్టోబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం ఈలేగాం గ్రామంలోని నవోదయ పాఠశాల విద్యార్థులు అల్లకొండ మనస్వి,నమత్కర్ మధుప్రియ హిమాచల్ ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను,యోగా గురువు గంగప్రసాద్ ను భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్,ఆర్డిఓ కోమల్ రెడ్డి సన్మానించి అభినందనలు తెలియజేశారు.



సూర్య
ఆదివారం 20 అక్టోబర్ 2024

### కొమురం భీం విగ్రహాన్ని

## ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ఉట్నూర్ ,19అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**



ఉట్నూర్ మండలంలోని తాటిగూడ గ్రామంలో నూతన కొమరం భీమ్ విగ్రహాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మభొజ్జు పటేల్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేలను గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరామ్ గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొమురంభీం విగ్రహం ఏర్పాటుతో ప్రతిఒక్కరూ స్ఫూర్తిపొందాలన్నారు. అలాగే ఆదివాసి గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను సన్మానించిన

## బ్యాట్మింటన్ క్రీడాకారులు



**ఉట్నూర్ ,19అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండల బ్యాట్మింటన్ క్రీడా సమక్య నాయకులు ఖానాపూర్ ఎమ్మెల్యే భోజ్జు పటేల్ ను ఉట్నూర్ లోని వారికార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఉట్నూర్ మండల కేంద్రంలో బ్యాట్మింటన్ కోర్ట్ ఏర్పటు చెయ్యాలని క్రీడాకారులు కొరారు. స్పందించిన ఎమ్మెల్యే ఉట్నూర్ మండల కేంద్రంలో క్రీడాకారులకోసం బ్యాట్మింటన్ కోర్టు ఏర్పటు చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమములో మండల తహశీల్దార్ ప్రవీణ్, అజయ్ నిరూప్ తదితరులు పాల్గొన్నారు.

### మెడిటేషన్ పై

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం


**భైంసా రూరల్,అక్టోబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం పిఎస్ఎస్ఎం నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడిటేషన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ధ్యానం వల్ల జ్ఞాపకశక్తి పెంపొందుతుంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ఎం నిర్మల్ జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ రాజేశ్వర్,బేబీ కస్తూరి,విజయ,సుజాత,పాఠశాల ఉపాధ్యాయులు రవి జాదవ్,రజిని,భూమేష్,విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రూప్-1 అభ్యర్థులపై దాడి దుర్మార్గం

### - టిఎన్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకృష్ణదేవరాయలు.



**బెల్లంపల్లి, అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్:** గ్రూప్-1 అభ్యర్థులపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అది దుర్మార్గమని తెలంగాణ నిరుద్యోగ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.ఈ సందర్భంగా తాండూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనను పరిగణనలోకి తీసుకొని గ్రూప్-1 వాయిదా వేసి జీవో నంబర్ 29 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జీవో నంబర్ 29 ఎస్సీ ఎస్టీ బీసీలు నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని అన్నారు. నిరుద్యోగులపై గ్రూప్-1 అభ్యర్థులపై లాఠీచార్జి దారుణమని అరెస్టు చేసిన విద్యార్థులను గ్రూప్-1 అభ్యర్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి తేటతెల్లమైందని అన్నారు. హైదరాబాద్ లోని అశోక్ నగర్ చౌరస్తా నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు విద్యార్థులపై నిరుద్యోగులపై పోలీసులు చేసిన దాడికి రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించని పక్షంలో విద్యార్థులు నిరుద్యోగులతో కలిసి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## చెరువులో చేపపిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే

**ఉట్నూర్ ,19అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండల కేంద్రంలోని గోపయ్య చెరువులో శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మభొజ్జు పటేల్ చేప పిల్లలను విడుదల



చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మత్స్య అభివృద్ధి పథకం ద్వారా ప్రభుత్వం 100% రాయితీపై ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. కావున దీనిపై బిఆర్ఎస్ నాయకులు అనవసర రాద్దాంతం చేయవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని ప్రతిఒక్కరు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

### షార్ట్ సర్క్యూట్ కు గురైన

## దుకాణాన్ని పరిశీలించిన ఆడే గజేందర్

**ఇచ్చోడ అక్టోబర్ 19 సూర్య మేజర్ న్యూస్**


మండల కేంద్రానికి చెందిన జాఫర్ ఉద్దీన్ బేకరీ అలాగే కిరణా



షాప్ విద్యుత్ ఘాతానికి గురై కలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ కాలిపోయిన దుకాణాన్ని పరిశీలించారు అనంతరం అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట ఇచ్చోడ అలాగే బోథ్ మండలం నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలో సత్తా చాటిన సుప్రీత్ రెడ్డి

**జన్నారం,19అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 విభాగంలో మంచిర్యాల జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో స్లేట్ ఎక్స్ లెన్స్ స్కూల్ విద్యార్థి ఏనుగు సుప్రీత్ రెడ్డి ఈనెల 18న మంచిర్యాల్ బాలుర హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ఆదిలాబాద్ జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన సుప్రీత్ రెడ్డిని సైతం స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు అభినందించారు.

## ఐ ఎన్ టి యు సి ద్వారా సమావేశం

**శ్రీరాంపూర్, అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి మనుగడ, కార్మిక హక్కుల పరిరక్షణ ఐ ఎన్ టి యు



సి తో నే సాధ్యం అని,శ్రీరాంపూర్ ఓసిపి లో శనివారం ఐ ఎన్ టి యు సి అధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించినారు.ఈ సమావేశానికి ఐ ఎన్ టి యు సి ఫిట్ కార్యదర్శి జాన్సన్ అధ్యక్షత వహించినారు. శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు, కేంద్ర ఉపాధ్యక్షులు కలవేణి శ్యామ్, ఉప ప్రధాన కార్యదర్శి గరిగే స్వామి, లు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థ మనుగడ కార్మికుల సంక్షేమంగా ఉండాలంటే అది ఒక్క ఐ ఎన్ టి యు సి జనక్ ప్రసాద్ కృషి, పట్టుదలతోనే సాధ్యమని, సింగరేణి సంస్థను భవిష్యత్ తరాలకు అందించాలంటే, మెటల్ మైనింగ్ విద్యుత్, సిమెంట్ సాఫ్ట్వేర్ రంగాలకు, విస్తరింపజేయాలని అన్నారు.గేట్ మీటింగ్ అనంతరం ఓసి లోని స్థానిక సమస్యలపై గని మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జాతీయ సమితి సభ్యులు భీంరావు, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ తిరుపతి రాజు, కేంద్ర కార్యదర్శి కాల్వ శ్రీనివాస్, ఏరియా కార్యదర్శులు నీలం సదయ్య తదితరులు పాల్గొన్నారు.

### పేదల పెన్నిధి

## సభవత్ శ్రీనివాస్ నాయక్ అన్న

**ఇచ్చోడ అక్టోబర్ 19సూర్య మేజర్ న్యూస్,**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయమైన బతుకమ్మ పండగ సందర్భంగా నిన్న సాయంత్రం బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలం నర్సాపూర్ గ్రామం ఆడబిడ్డ లకు 5000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. శ్రీనివాస్ నాయక్ అన్న బోథ్ నియోజకవర్గం లో సహాయం కోరే నిరుపేదలకు మారేందరికో సాహాయం చెయ్యడానికి ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ నాయక్ అన్న సైన్యం సభ్యులు చెవుల బాపూరావు. మధుకర్ రాములు. పోశెట్టి. శ్రీనివాస్ నవీన్. బుజంగ్. పింటూ. సాయి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో అటవీ శాఖ ఉద్యోగులకు వైద్య పరీక్షలు





**శ్రీరాంపూర్, అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ సి ఓ ఏ క్లబ్లో డి వై సీఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని అటవీ శాఖ ఉద్యోగులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసినారు. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియా పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. వైద్య శిబిరంలో అటవీ శాఖ ఉద్యోగులకు, గుండె సంబంధిత ఈసీజీ,వివిధ రకాల రక్త పరీక్షలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జి.ఎం.ఎన్ సత్యనారాయణ, ఆర్కే సిక్స్ గని మేనేజర్ తిరుపతి, డాక్టర్ మనీషా ,మంచిర్యాల్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సర్వేశ్వర్, అటవీ శాఖ అధికారులు, పారా మెడికల్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి కళోత్సవ పోటీలకు
## ఎంపికైన స్లేట్ విద్యార్థిని

**జన్నారం, అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**



విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించేందుకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈనెల 16న నిర్వహించిన కళోత్సవం 2024 సంవత్సరానికి గాను మంచిర్యాల జిల్లా స్థాయి కూచిపూడి నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జన్నారం మండలం స్లేట్ హై స్కూల్ కు చెందిన తొమ్మిదవ తరగతికి చదువుతున్న గాజుల సహస్ర అనే విద్యార్థిని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన సహస్ర గౌడ్ నవంబర్ 1న రాష్ట్రస్థాయిలో పాల్గొననుంది. ఈ సందర్భంగా ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయిలో పాల్గొన్న సహస్ర గౌడ్ ను స్లేట్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ రజిత రెడ్డి, ప్రిన్సిపల్ శిరీన్ ఖాన్, డాన్స్ మాస్టర్ నర్మద, ఉపాధ్యాయులు అభినందించారు.

### ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం

**గుడిహత్నూర్: అక్టోబర్, 19 మేజర్ సూర్య న్యూస్**
మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వాఖ్యలు చేసిన నర్సింహానంద్ పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ముస్లిం కమిటీ పిలుపు మేరకు శనివారం గుడిహత్నూర్ మండల కేంద్రంలో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు దుకాణాలు బంద్ ఉండడంతో మార్కెట్ బోసిపోయింది. మండల కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రపంచ శాంతి దేవదూత మహ్మద్ ప్రవక్త అంటే ముస్లింలకు అత్యధిక ప్రేమని ప్రవక్త మొత్తం ప్రపంచ మానవాళి కొరకు శాంతిని బోధించుట కొరకు వచ్చారని అలాంటి వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసి ముస్లింల మనోభావాలను దెబ్బతీయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు భారతదేశంలోని ఆర్టికల్ 25 నుండి 28 వరకు ఉన్న మత స్వేచ్ఛ హక్కుల ను హరించే విధంగా భారతదేశంలో కొంతమంది పని కట్టుకును ఇస్లాం పై మరియు వారి ఆచారాలపై కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు అనంతరం నరసింహానంద్ సరస్వతి పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పిఎస్సై జీవన్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు సయ్యద్ జాఫర్, షహజాద్, మాజీ ఎంపీటీసీ శగిర్ ఖాన్, గౌస్, తాహేర్,అతిక్ ఖాన్, షహబాజ్ ఖాన్, అర్షద్ ఖురోషి, యూసఫ్ ఖాన్, ఖదీర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ ఆలయానికి విరాలంగా ఫ్యాన్ అందజేత

**కడెం,అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**
కడం మండలంలోని లింగాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయానికి ప్రజ్ఞ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో శనివారం రోజున ఫ్యాన్ ను విరాలంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ స్కూల్ కరస్పాండెంట్ బాజగోని రంజిత్ గౌడ్, కారోబర్ మాదాసు రాజన్న, సుతారి రాజెష్, అంబటి వినోద్, సుతారి రాకేష్, పెద్ది రాజు తదితరులు పాల్గన్నారు.



## ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ
### - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్

**నేరడిగొండ అక్టోబర్19 సూర్య మేజర్ న్యూస్ :**
కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. శనివారం రోజున మండలంలోని రోల్ మామడ గ్రామంలో ఎస్డిఎఫ్ నిధుల నుంచి స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి



రూ. 5లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకుగాను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు మాకు కనీసం కూర్చోడానికి కనీసం(బెంచీలు) లేవని విన్నవించారు. వెంటనే ఆయన స్పందిస్తూ వారం రోజుల్లోగా తన సొంత డబ్బులతో 10 బెంచీలు సమకూర్చి స్కూల్ కి పంపిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బోథ్ వ్యవసాయ శాఖ అధ్యక్షులు బొడ్డు గంగారెడ్డి ఉపాధ్యక్షుడు ఆడే వసంతరావు బ్లాక్ అధ్యక్షులు ప్రఫుల్ చందర్ రెడ్డి యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి తోడసం శంకర్ యాదవరావు కపిల్ షేక్ అబూద్ గాజుల పోతన్న గడ్డం నారాయణ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

### బాధ్యతలు చేపట్టిన
## ఇంజనీరింగ్ అధికారులకు సన్మానం

**నేరడిగొండ అక్టోబర్19 సూర్య మేజర్ న్యూస్**
మండలంలో నూతన బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఈఈ టీ డబ్ల్యూ హెచ్ సతీష్ ఏఈ శేఖర్ లను శనివారం రోజున గిరిజన లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువతో సన్మానించారు. మండలంలోని పలు పెండింగ్ లో ఉన్న పనులన్నింటిని పూర్తిచేసే విదంగా కృషి చేసి కాంట్రాక్టర్లకు న్యాయం చేకూర్చాలని, ఐటీడీఏ ద్వారా గిరిజన తండాలు గూడాలలో నిధులు మంజూరుకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.



### అడవితల్లి ముద్దుబిడ్డ కొమురం భీంకు ఘన నివాళులు

**నేరడిగొండ అక్టోబర్19 సూర్య మేజర్ న్యూస్.**
జల్ జంగల్ జమీన్ నినాదంతో అడవి బిడ్డల హక్కుల కోసం



పోరాడిన కొమురం భీం పోరాట పటిమ ఎన్నటికీ మరువలేనిదని,వారి ఆశయ సాధనకోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు. శనివారం రోజున మండల కేంద్రంలో ఆదివాసీ వీరుడు కొమురం భీమ్ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలో నిర్వహించిన ర్యాలీలో ఆడే గజేందర్ పాల్గొని కొమరం భీం విగ్రహానికి ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. కొమురం భీం చేసిన సేవలను గుర్తుచేస్తూ కొనియాడారు. ఆయన వెంట మండల అధ్యక్షులు ఆడే వసంతరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి తోడసం శంకర్ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి కపిల్ దేవ్ తదితరులు ఉన్నారు.

### జీవితంపై విరక్తితో
### పురుగుల మందు సేవించి యువకుడు ఆత్మహత్య

**జన్నారం, అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**
జీవితంపై విరక్తి చెంది మద్యం మత్తులో గుర్తుతెలియని మందు సేవించి శనివారం జన్నారం మండలం కలమడుగు గోదావరి సమీపంలో దస్తురాబాద్ మండలం మున్యాల్ కు చెందిన మున్నూరు రాజేశం (27) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక అదనపు ఎస్సై రాథోడ్ తానాజీ నాయక్ తెలిపారు. రెండు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిన రాజేశం శుక్రవారం బుట్టాపూర్ తన చెల్లె సుతారి సత్తవ్వ ఇంట్లో రాత్రి పడుకొని శనివారం ఉదయం బయటకు వెళ్లినట్లు మృతుని తల్లి యమునూరు రాజవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. తన కుమారుడు ఆత్మహత్యపై ఎలాంటి అనుమానం లేదని తల్లి రాతపూర్వకంగా ఇచ్చిందని రాథోడ్ తానాజీ నాయక్ తెలిపారు.



సూర్య నేటి దినపత్రిక

ఆదివారం 20 అక్టోబర్ 2024

### కౌట బి బీసీ బాలుర వసతి గృహంలో

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

**- క్రమశిక్షణతో విద్యను అభ్యసించి పాఠశాలకుఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి - కౌటా బి జెడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శశిధర్ రెడ్డి**

**బోథ్, అక్టోబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ వసతి గ్రహాలలో నివాసముంటూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులతో పాటు ఏక రూప దుస్తులు కూడా అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం చదువుకోడానికి కావలసిన పుస్తకాలు



వసతులన్నీ కల్పిస్తుంది కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి కష్టపడి చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. శనివారం సాయంత్రం బోథ్ మండలంలోని కౌటా భి గ్రామంలో ఉన్న బీసీ వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థులకు కౌటా భి జడ్పి ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పి శశిధర్ రెడ్డి ఇన్చార్జి వార్డెన్ కృష్ణ పల్లి శ్యాంసుందర్ ఐకెపి ఎపిఎం మాధవ్ సిసి సుభద్ర సంజీవ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మూడు నుంచి ఏడవ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులకు 41 ఏకరూప దుస్తులు ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 40 మంది విద్యార్థులకు 40 మొత్తం 81 ఒక మంది విద్యార్థులకు ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ కృష్ణపల్లి శ్యాంసుందర్ తెలుగు పండిత్ కేదార్నాథ్ ఐకెపి ఎపిఎం మాధవ్ సిసిలు సుభద్ర సంజీవ్ సిబ్బంది లక్ష్మి పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సిరికొండలో

## ఘనంగా కుమరం భీం 84 వ వర్ధంతి

**సిరికొండ అక్టోబర్ 18 సూర్య మేజర్ న్యూస్**

భూమికోసం భుక్తి కోసం ఆదివాసీ హక్కుల కోసం నిజాం రజాకార్ల నియంతృత్వం పై పోరాడి అమరుడైన మాన్యం వీరుడు కుమరం భీం కు ఘనంగా నివాళులర్పించారు శుక్రవారం సిరికొండ



మండల కేంద్రంలోని కుమరం భీం చౌక్ వద్ద కుమరం భీం 84 వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అయిన చిత్రం పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కుమరం భీం చేసిన ఆశయాలను సాధనకు ముందుకు సాగాలని ఆదివాసీ సంప్రదాయాలతో డోలు సన్నాయి లతో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో తుండు దెబ్బ మండల అధ్యక్షుడు కుమరం యాదవ్ రావు, కుమరం భీం ఆశయం సాధన కమిటీ అధ్యక్షుడు కొట్నాక్ పాండు, రీమ్మ సార్మెడి అమృత్ రావు, మాజీ ఎంపిపి అమృత్ రావు, విద్యార్థి సంఘం అధ్యక్షుడు సిడం నాగోరావ్, మాజీ సర్పంచ్ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ కుమరం రఘురాం, పెంటన్న, బాలాజి, ఇమామ్, బారిక్ రావు, ఏఎస్సై రమేష్, లక్ష్మణ్,గునవంత్ రావు, మాధవ్ పటేల్, విద్యార్థి సంఘం యువకులు వివిధ గ్రామ పటేల్లు దేవరిలు, మహాజన్ లు గ్రామ నుంచి వచ్చిన గ్రామ పెద్దలు మరియు యువకులు మహిళలు యువతులు పాల్గొన్నారు.



### కామన్ పల్లి వాస్తవాలను

## సందర్శించిన హైదరాబాద్ డిప్యూటీ కన్జర్వేటర్

**జన్నారం, అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం అటవీ డివిజన్ ఇందన్ పల్లి రేంజ్ పరిధిలో గల కామన్ పల్లి వాచ్ టవర్ ను శనివారం ఉదయం హైదరాబాద్ ఫారెస్ట్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ కన్జర్వేటర్ సిరిపురం మాధవరావు సందర్శించారు. వాచ్ టవర్ పైనుంచి కుంటలో వారి వివిధ రకాల పక్షులను తమ కెమెరాల్లో బంధించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరగనున్న అధికారుల సమావేశానికి హాజరు కావడానికి వచ్చిన మాధవరావు గత కొన్ని



సంవత్సరాలుగా జన్నారం ఎఫ్ డీఓ గా పనిచేసిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అడవిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు సిబ్బంది సహకారంతో ఏడు సంవత్సరాలు ఇక్కడ పనిచేయడం అదృష్టంగా భావించానని కవ్వాల్ అడవి అంటేనే తనకు ఎంతో ఇష్టమని జీవితాంతం గుర్తుండే పనులు ఇక్కడ జరిగాయని అంతేకాకుండా రకరకాల జంతువులు కిలకిలలాడే పక్షులను చూస్తుంటే ఆకలి మరిచిపోవడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట జన్నారం ఎఫ్ ఆర్ వో తిరుపతి, ఎఫ్ ఎస్ ఓ లు హనుమంతరావు , కిరణ్మయి, జ్యోతి ఎఫ్ బీ వోలు లాలు బాయ్, రుబీనా తదితరులు ఉన్నారు.

## కళా ఉత్సవం జిల్లాస్థాయి పోటీలలో సత్తా చాటిన బైంసా ధరణి శ్రీ బృందం



**భైంసా టౌన్,అక్టోబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు నిర్మల్ జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కళా ఉత్సవం జిల్లా స్థాయి పోటీలను శనివారం నిర్వహించారు.ఈ పోటీల్లో ఆయా మండలాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరచిన నిర్మల్ టిఎస్ఆర్జె కళాశాల బృందం మొదటి బహుమతి,భైంసా శార్వాణి ధరణిశ్రీ బృందం రెండవ బహుమతి గెలుచుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి బహుమతులు ప్రదానం చేసి అభినందించారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం**

**ఆసిఫాబాద్, 19 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ఈనెల 22వ తేదీ నుండి నిర్వహించనున్న సదరం శిబిరాలను అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం శిబిరం నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు తమ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య సేవ కేంద్రంలో దివ్యాంగత్వ పరీక్ష చేయించుకుని స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత దివ్యాంగత్వ ఆరోగ్య పరీక్ష పత్రాలతో శిబిరానికి హాజరు కావాలని తెలిపారు. ఈనెల 22వ తేదీన మానసిక వైకల్యం, 24న కంటిచూపు, 25న మూగ/చెవిటి, 29న ఎముకల సంబంధిత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులు సకాలంలో హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యతమైన విద్య

**గుడిహత్నూర్: అక్టోబర్, 19 మేజర్ సూర్యన్యూస్**

కార్పొరేట్, ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పేద విద్యార్థులను ఉన్నతమైన స్థానాలు అందించడంతో పేద విద్యార్థులు ఉన్నతమైన స్థానాలు అధిరోహిస్తున్నారని డిఇఓ ప్రణీత అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆమె తనిఖీచేశారు.పాఠశాలకు నూతనంగా వచ్చిన ఇద్దరు ఉపాధ్యాయులను సన్మానించారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన పేరెంట్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ




ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. సత్సంబంధాలు కలిగి ఉన్నప్పుడే విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవచ్చు అన్నారు.ప్రతి నెల మూడో శనివారం రోజున పాఠశాలలో ఏర్పాటు చేసే పేరెంట్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నప్పుడే పాఠశాల యొక్క సమస్యలు బయటికి వస్తాయన్నారు.పాఠశాల యొక్క సమస్యలు తమ దృష్టికి వస్తే దానిని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను, ఉపాధ్యాయుల కొరతను డిఇఓ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వాస్తవమేనని సాధ్యమైనంత వరకు ఉపాధ్యాయుల సర్దుబాటు చేసి కొరత రాకుండా చూసుకుంటామని డిఇఓ అన్నారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సెక్టరోల్ ఆఫీసర్ సుజాత్ ఖాన్, ఎంఈఓ రాథోడ్ ఉదయ్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవదాస్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### నాటు సారా తయారు చేస్తూ

## పట్టుబడ్డ మహిళకు రూ. 60 వేల జరిమానా

**గుడిహత్నూర్: అక్టోబర్, 19 మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోని నేరడిగొండ తాండ గ్రామానికి చెందిన రాథోడ్ రాధాబాయి అనే మహిళ పలుమార్లు నాటు సారాతయారు చేస్తూ పట్టుబడడంతో గుడిహత్నూర్ తహసిల్దార్ కవితా రెడ్డి రూ 60 వేల జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు. జరిమానను సదరు మహిళతో శనివారం చలాన్ రూపంలో కట్టించినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా నాటు సారా తయారుచేసిన , అమ్మిన కఠిన చర్యలు తీసుకొని జరిమానా విధించి శిక్షిస్తామన్నారు.

### ఎయిడ్స్ వ్యాధి పై

## పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**భైంసా టౌన్,అక్టోబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్రనిలయం పులేనగర్ పాఠశాలలో శుక్రవారం బైంసా ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐసిటిసి సిబ్బంది మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ ఏ. మహిపాల్ రెడ్డి,డిఎస్ఆర్సి కౌన్సిలర్ బి.సతీష్,శూర్ ఎన్జీవో స్టాఫ్ ఒ.ఆర్.డబ్ల్యు ధనలక్ష్మి, ప్రేమల,సరిత,విజయలక్ష్మి,పాఠశాల ప్రధానఆచార్యులు బి.దేవేందర్,ఇన్చార్జి ప్రిన్సిపాల్,ఎస్.పోతన్న,ఆచార్యులు అవదూత్,శిరోమణి,ప్రవీణ్,విద్యార్థులు పాల్గొన్నారు.



# అమరవీరుల ఉద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

## - ఎంసీపీయూ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పిలుపు

**బెల్లంపల్లి, అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి కొత్త బస్టాండ్ చౌరస్తాలోఏపూరి ఎర్ర సూర్యుడు మాజీ శాసనసభ్యులు ఎంసిపిఐ(యు) అగ్ర నాయకులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతిని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ ఎస్ మండలం ఏపూరి గ్రామంలో పుట్టి చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలను కలిగి కామ్రేడ్ సుందరయ్య బాటను ఎంచుకొని ఆనాడు పార్టీ ఆదేశానుసారం నర్సంపేట పోయి ఆదివాసి గిరిజనుల హక్కులకై నిరంతరం పోరాడుతున్న సమయంలో అక్కడ ఉన్నటువంటి బూర్జువ భూస్వామ్య గుండాలచే అనేకసార్లు హత్యా ప్రయత్నాల నుండి బయటపడి అక్కడున్న ఉద్యమాన్ని నిలబెట్టుటలో అక్కడ కామ్రేడ్స్ కు అండదండలు ఇస్తూ అక్కడి భూస్వాములు అనేక మందిని హత్యలు చేసి ఉద్యమాన్ని దెబ్బతీయాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా కామ్రేడ్ ఓంకార్ వారికి అండదండలుగా ఉంటూ పార్టీని ప్రజలను కాపాడుతూ నర్సంపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఐదుసార్లు ఏకతాటిగా గెలిచి ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిన అమరజీవి,మృత్యుమ్ జయులు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్. వారి ఆశయ సాధన కోసం రాష్ట్రంలోని నలుమూలల ప్రతి గ్రామంలో వారి యొక్క వర్ధంతిని ఈనెల 17 నుండి 31 వరకు చేయాలని అందులో భాగంగానే శనివారం రోజున బెల్లంపల్లి పట్టణంలో మంచిర్యాల జిల్లాకమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని, మహానుభావుని ఆశయాలను తీసుకపోవటంలో సామాజిక న్యాయం బహుజన




రాజ్యాధికారం బీసీ జన గణ కార్యక్రమాలను తీసుకొని ఈ ప్రాంతంలో ఎం సి పి ఐ యు ఉద్యమాలు చేస్తున్నదని,కామ్రేడ్ ఓంకార్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకపోవట కొరకు బహుజనులకు ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలు వెనుకబడి రాజ్యాధికారం దూరంగా ఉన్నటువంటి విషయాన్ని కామ్రేడ్ ఓంకార్ గ్రహించి మహాజన ఫ్రంట్ ను స్థాపించి తొమ్మిది కమ్యూనిస్టు పార్టీలను ఏకం చేసి సామాజిక న్యాయమే ధ్యేయంగా తుదిశ్వాస వరకు పనిచేశారని,వారు స్థాపించిన ఎం సి పి ఐ యు పార్టీ దేశంలో విస్తరించి 17 రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేసుకొని వారి ఆశయబాటలో పయనించినప్పుడే వారికి ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్నాయని,వారి ఆశయాలను అందిపుచ్చుకుని ఆయన బాటలో పాయనించినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వాళ్లమవుతామని అన్నారు. ఈకార్యక్రమంలోఆరెపల్లి రమేష్,సతీష్,తొగరి రాహుల్,అరుణ్,రాజు,శ్రీను,మంజిత్,తదితరులు పాల్గొన్నారు.

---

### మరుగుదొడ్లు, మూత్ర శాలలు లేక

## ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

**బెల్లంపల్లి, అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**

కన్నెపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు లేక కన్నెపల్లి విద్యార్థిని,విద్యార్థులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు.




ఈ సందర్భంగా ఈరోజు విద్యార్థుల తల్లిదండ్రులు మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల్లో ,ఎంపీడీవో,అధికార దృష్టికి వినతిపత్రం రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ గతంలో కట్టిన మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ వాటిని మరమ్మత్తు చేయలేక అందులో నీరు లేక తీవ్ర దుర్వాసన తోటి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి పాఠశాల మన ఊరు-మనబడి కింద మంజూరు అయినప్పటికీ అప్పటి కాంట్రాక్టు నిర్లక్ష్య వల్ల ఇలా దాపరిల్లిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలలో స్కావెంజర్లను ప్రభుత్వం నియమించాలని తల్లిదండ్రులు అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని వారు అధికారులకు విన్నవిచ్చుకున్నారు.

### బాలికల బాక్సింగ్ లో రజతం

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

నర్సాపూర్ గ్రామానికి చెందిన పుట్టి అభినయ రాష్ట్రస్థాయిలో బాలికల బాక్సింగ్ లో 52 కేజీల విభాగంలో రజతం సాధించడం జరిగింది. దానికిగాను నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, నాయకులు గంగాధర్ గౌడ్, నరేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,మహిపాల్ లింగారెడ్డి, నాగేష్, రజనీకాంత్, రవి, మండలనాయకులు పాల్గొనడం జరిగింది.



---

## గిరిజన దండోరా దర్బార్ పోస్టర్ ఆవిష్కరణ

**బెల్లంపల్లి, అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో జరిగిన ఆదివాసీ గిరిజన నాయకులు, బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కలిసి దండోరా దర్భార్ పోస్టర్ ని విడుదల చేసిన ఆదివాసీ నాయకులు. కాంగ్రెస్ నాయకులు ఈ నెల 27



ఆదివారం రోజున దండరీ కార్యక్రమం అనంతరం దర్భార్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని గిరిజన దండోరా దర్బార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్, జిల్లా స్థాయి ఆదివాసీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్జీయూకేటీ సమన్వయ సమావేశం నిర్వహించిన వీసీ

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

ఆర్జీయూకేటీ బాసర పరిపాలన భవనములో గల కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ అధ్యక్షత సమన్వయ సమావేశం నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ సాంకేతిక పోటీ ప్రపంచంలో సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు విద్యార్థులను సిద్ధం చేయాలని అధ్యాపకులను సూచించారు. ప్రతి అధ్యాపకుడు ఒక అంబాసిడర్ గాతమ విధులను నిర్వహించి విశ్వవిద్యాలయ ఖ్యాతిని పెంపొందించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.



---

### ప్రయాణికులకు రోడ్డు భద్రత

## అవగాహన సదస్సు కార్యక్రమం

**ఇచ్చోడ, అక్టోబర్ 19 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని తాత్కాలికమైన బస్టాండ్లో ప్రయాణికులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు అలాగే గమ్యం ఆప్ క్యూఆర్ కోడ్ గురించి ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులకు వివరంగా తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్క ప్రయాణికుడు గమ్యం యాప్ డౌన్లోడ్ చేసుకొని మీ యొక్క బస్సు ఎక్కడ ఉందో మీ ఫోన్లో మీరు తెలుసుకోవచ్చు అలాగే ఆర్టీసీ ఇస్తున్న రాయితీల




గురించి అలాగే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వివరంగా తెలియజేయడం జరిగింది. ఇందులో ఆన్ డ్యూటీ ఇచ్చోడా కంట్రోలర్ అలాగే అదిలాబాద్ సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ యూసుఫ్ అదిలాబాద్ డిపో పాల్గొన్నారు.

### తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

**బెల్లంపల్లి, అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణ బస్తి వాడలో దళిత గిరిజన నివసిస్తున్న ప్రజలకు



మౌలిక సదుపాయాలు, కల్పించుట కొరకు, నిరుద్యోగ యువతి యువకులకు సంక్షేమ పథకాలు తోపాటు ఉపాధి అవకాశాలు, కల్పించుటకై, ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను, పరిష్కారానికై, కేంద్ర మాజీ మంత్రివర్యులు స్వర్గీయ గడ్డం వెంకట స్వామి స్ఫూర్తితో అక్టోబర్ 23 నుండి నవంబర్ 8 వరకు, పట్టణ బస్తీ భరోసా బాట కార్యక్రమం ద్వారా వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి, బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ మరియు ప్రభుత్వ అధికారులకు సర్వే చేసి నివేదికను తెలియపరచి సమస్యలను పరిష్కారం చేసే విధంగా నిర్వహిస్తున్న బెల్లంపల్లి పట్టణ బస్తీ భరోసా బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ భాగస్వాములై పాల్గొనగలరని అందరికీ పేరుపేరునా, దళిత సంఘాల ఐక్యవేదిక విజ్ఞప్తి చేస్తుంది అని శనివారం రోజున బెల్లంపల్లి తిలక్ మైదానంలో కరపత్రాలు ఆవిష్కరించిన ముఖ్య సలహాదారులు, మల్లారపు చినరాజం, పట్టణ అధ్యక్షులు కుంభాల రాజేష్, ప్రధాన కార్యదర్శి,రత్నం ఐలయ్య, ముఖ్య సలహాదారులు డి ఆర్ శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షులు కుష్ణ పెల్లి రాజలింగు, మద్దెల గోపి, కాంపెల్లి శంకర్ బాబు, పట్టణ కార్యదర్శులు పైడిమల్ల చంద్ర శేఖర్, గోగర్ల షేకర్, కార్యవర్గ సభ్యులు ఎల్తురి శంకర్, గజ్జల రాంనాథ్,తదితరులు పాల్గొన్నారు.

### దేవాలయాలపై దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి

**నిర్మల్ అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

హిందూ దేవాలయాలపై దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని వీహెచ్పీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. హిందూ దేవాలయాలపై ఓ ప్రణాళిక ప్రకారం మతోన్మాదులు దాడులకు పాల్పడుతూ విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేవాలయాలపై దాడులకు పాద్పడ్డ వారిని పోలీసులు మతిస్థిమితం లేని వారిగా చూపించడం సరైంది కాదని పేర్కొన్నారు.



# ఎల్.ఆర్.ఎస్. సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలో గల ఎన్. జి. ఓ.ఎస్. కాలనీ, గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. -2020 పథకంలో అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ కొరకు అందిన దరఖాస్తులను రికార్డులు సరి చూసి సదరు ప్లాట్ల భౌగోళిక స్థితిని పరిశీలించి ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. నిషేధిత, ప్రభుత్వ భూములు, చెరువు శిఖం, వాగుల సంబంధిత భూముల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేతస్థాయి పరిశీలనకు వెళ్ళినప్పుడు దరఖాస్తుదారుడికి సమాచారం అందించి దరఖాస్తు సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించాలని తెలిపారు.



సర్వే ప్రక్రియను నిర్ణీత గడువు లోగా పూర్తి చేసి తదుపరి కార్యచరణకు రికార్డు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి, తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, టీం సభ్యులు, పంచాయితీ కార్యదర్శి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వివేక్ భూమి పూజ

**మందమర్రి టౌన్, అక్టోబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోని వివిధ వార్డుల్లో 2.80 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శనివారం భూమి పూజ చేశారు. పట్టణంలోని పలు




వార్డుల్లో 2.80 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సేఫ్టీక్ ట్యాంక్ పైప్ లైన్ తదితర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వివేక్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. పట్టణంలో అంతర్గత రహదారులు, అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని, రానున్న రోజుల్లో పట్టణాన్ని చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రోడ్లు డ్రైనేజీలు సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అభివృద్ధి పనులను అధికారులు నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు, మండల తహశీల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు సొత్కు సుదర్శన్, దుర్గం నరేష్, నోముల ఉపేందర్ గౌడ్, గుడ్ల రమేష్, పైడిమల్ల నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, అర్చిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడిలా అర్ధరాత్రి రక్తదానం చేసిన రాజు

**భైంసా టౌన్,అక్టోబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని జిబిఎన్ ఆసుపత్రిలో రమేష్ అనే బాబుకి అత్యవసరంగా ఏబి నెగిటివ్ రక్తం అవసరమైంది. ఈ సమాచారాన్ని ఆసుపత్రి వర్గాలు ఐక్యత సేవా బృందానికి అందించారు. ఐక్యత సేవా




బృందం ద్వారా విషయం తెలుసుకున్న భైంసా పట్టణానికి చెందిన రాజు అర్ధరాత్రి సమయంలో రక్తనిది కేంద్రానికి వచ్చి రక్తం అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాజును ఆసుపత్రి వర్గాలు, రోగి బంధువులు, ఐక్యత సేవాసమితి సభ్యులు అభినందించారు.

## విద్యార్థుల ప్రాణాలంటే మీకు లెక్క లేదా..ఏబీవీపీ

**నిర్మల్ అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థుల ప్రాణాలతో ఆర్టీఏ అధికారులు చెలగాటం ఆడుతున్నారని ఏబీవీపీ హిందూ విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ అన్నారు. శనివారం నిర్మల్ పట్టణ కేంద్రంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులు ఆటోలో 15 మంది వెళ్లిన ఆర్టీఏ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. స్కూల్ బస్సులకు ఫిట్నెస్ లేకుండా నడుపుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దినేష్, సన్నీ, దుర్గా, దాస్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి ఎంపిక

**మందమర్రి టౌన్, అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు మందమర్రి పట్టణంలోని ఓర్రెగడ్డ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పిట్టల శివకృష్ణ ఎంపిక కావడం హర్షణీయమని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఐ పద్మజ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని వారు సూచించారు. శనివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన 68వ జోనల్ లెవెల్ కరాటే సెలక్షన్స్‌లో మందమర్రి పట్టణంలోని ఓర్రెగడ్డ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి పిట్టల శివకృష్ణ అండర్ 50 కేజీల విభాగంలో పాల్గొని రాష్ట్రస్థాయి కరాటే సెలక్షన్స్ కు ఎంపిక కావడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థి నవంబర్ 2 నుండి 4వ తారీఖు వరకు సంగారెడ్డి జిల్లాలో జరగబోయే 68వ రాష్ట్రస్థాయి కరాటే సెలక్షన్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ని ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మజ అభినందించారు.



## ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల విరాళం

**తానూర్,అక్టోబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలంలోని బొంద్రట్ ప్రాథమిక పాఠశాలకు దివ్యాంగ్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 కుర్చీలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పంచగుడి



మహేష్ ను పలువురు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రేణుక, ప్రధానోపాధ్యాయులు అజయ్, ఉపాధ్యాయులు యోగిత, రాజేశ్వర్, మాజీ సర్పంచ్ కేశవ్, గ్రామస్తులు భోజరాం పటేల్, సాయినాథ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## నూకపెల్లి కర్ణాకర్ రెడ్డి ని పరమార్శించిన డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు శనివారం మామడ మండలం కమల్కోట్ గ్రామం లో నూకపెల్లి కూరునాకర్ రెడ్డి ని పరామర్శించారు .కర్ణాకర్ రెడ్డి తండ్రి నూకపెల్లి కృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యం తో మరణించారు .విషయం తెలిసిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబాలకి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ధైర్యంగా ఉండాలని ,తోడుగా ఉంటానని అన్నారు .శ్రీహరి రావు తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బి. శ్రీనివాస్ రెడ్డి, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ,పడాల శ్రీనివాస్ ,మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి ,మంగు లింగన్న ,రెడ్డి నర్సారెడ్డి ,రఘుపతి రెడ్డి ,శ్రీధర్ రెడ్డి ,రావుల ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల విలీన సభను విజయవంతం చేయాలి

**నిర్మల్ అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాదులోని సుందరయ్య భవన్లో రేపు నిర్వహించే ఐఎఫ్టీయూ విలీన సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి రాజన్న శనివారం తెలిపారు. నిర్మల్ పట్టణంలోని సోఫి నగర్లో బీడీ కార్మికుల ఆధ్వర్యంలో విలీన సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులను సంఘటితం చేసి సమస్యల పరిష్కారానికి టీయుటీఎఫ్ కృషి చేస్తుందన్నారు.

## ప్రసూతి మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

ప్రసూతి మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రసూతి మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన ప్రసూతి మరణాలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ మహిళలకు పరీక్షలు నిర్వహిస్తూ రక్తహీనత, పోషకాహార లోపాలను గుర్తించి అవసరమైన వారికి ఐరన్, కాల్షియం మాత్రలు అందించాలన్నారు. పోషకాహారం పట్ల గర్భిణుల్లో అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడి టీచర్లతో గర్భిణులకు మానసిక ఆరోగ్యం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. హైరిస్క్ కేసులు ఉన్న గర్భిణులను గుర్తించి అవసరమైన చికిత్సను అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ఆసుపత్రుల వద్ద కట్టుదిట్టమైన భద్రతను కొనసాగించాలన్నారు. ఆసుపత్రిలోని సీసీ కెమెరా నిఘాలో పర్యవేక్షించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నిరంతరం నియంత్రణ చర్యలు కొనసాగించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన డెంగ్యూ, ఇతర విష జ్వరాలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి రాజేందర్, వైద్యాధికారులు సురేష్, సౌమ్య, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



